క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

తానూరు: రాష్ట్రప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా మండలంలోని బామ్ని గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు బాశెట్టి రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిందని తెలిపారు. నాయకులు గంగాధర్, రైతులు, తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


బాధిత కుటుంబీకులకు ఎల్‌ఓసీ కాపీ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసారూరల్: భైంసాకు చెందిన సాయి ఇటీవల జరిగిన ప్రమాదంలో చేయి విరిగింది. ఆస్పత్రి ఖర్చుల కోసం రూ.1.50లక్షల ఎల్‌ఓసీ కాపీని మండలంలోని దేగాం గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నివాసంలో సోమవారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. నాయకులు రాజన్న, బుచ్చన్న, ఫారూక్‌హైమద్, భూమేశ్, హైమద్‌పాషా తదితరులు ఉన్నారు.

పాఠశాలలో టీఎల్‌ఎం మేళా


విద్యార్థులు తయారు చేసిన కాగితపు సంచులు

కడెం: మండలంలోని లింగాపూర్ జెడ్పీ పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా సోమవారం టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు అర్థం కావాలంటే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో పాఠాలు బోధించాలని హెచ్‌ఎం వెంకటరమణ అన్నారు. పర్యావరణ హితమైన కాగితపు సంచులు తయారు చేసిన విద్యార్థులను హెచ్‌ఎం అభినందించారు. ఉపాధ్యాయులు కాలేరి భూమేశ్వర్, కిషన్, కృష్ణవేణి, ఉషారాణి, కళావతి తదితరులు ఉన్నారు.

రైతుబీమాకు దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏవో

లక్ష్మణచాంద: స్థానిక రైతువేదిక వద్ద అర్హులైన వారు సోమవారం రైతుబీమాకు దరఖాస్తులు స్వీకరించారు. ఇదివరకు భూముల రిజిస్ట్రేషన్ అయి ఉండి బీమాకు దరఖాస్తు చేసుకుని రైతుల నుంచి ఏవో ప్రవీణ్ కుమార్ దరఖాస్తులు స్వీకరించారు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 4వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏఈవోలు ఉమామహేశ్వరి, సంతోష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

సోన్: రైతు బీమా చేసుకోని రైతులు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో వసంత్‌రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతు పట్టాదారు పాసు పుస్తకం, రైతు ఆధార్, నామిని ఆధార్ జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ బాట


మల్లాపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమం కొనసాగుతోంది. మల్లాపూర్‌లో సోమవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని టీచర్లు తల్లిదండ్రులను కోరారు. అంగన్‌వాడీ టీచర్లు లలిత, సునీత పాల్గొన్నారు.

పంటల రక్షణకు పాట్లు

- అడవి జంతువుల దాడిలో పంటలకు నష్టం
- దెబ్బతింటున్న చేలు
- రాత్రివేళ పొలాల్లో కాపాలాగా రైతులు


హిప్నెల్లి గ్రామంలో పంట కాపలా కాస్తున్న రైతు


హిప్నెల్లితండా గుట్టకు అనుకుని శివారులో రైతు వేసిన తాత్కాలిక గుడిసె

తానూరు: ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న రైతులకు ఏటా నష్టాలు తప్పడం లేదు. వానాకాలం సీజన్‌లో సోయా, పత్తి, కంది, పెసర, జొన్న పంటలపై అడవి జంతువులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. తానూరు, ముధోల్, కుభీర్, కుంటాల, భైంసా, బాసర మండలాల్లోని గుట్ట ప్రాంతానికి అనుకుని ఉన్న పొలాల్లో నష్టం తీవ్రంగా ఉంది. జింకలు, నెమళ్లు, అడవి పందులు, మానుబోతులు గుంపులుగా వచ్చి దాడి చేస్తుండడంతో పంటలు దెబ్బతింటున్నాయి. అడవి పందులు వేర్లనుంచి మొక్కలు పీకి పంటలు చేతికి రాకుండా చేస్తున్నాయని రైతులు ఆందోళన చేందుతున్నారు. పంట రక్షణ కోసం అనేక పాట్లు పడుతున్నారు. కుటుంబంలోని ఒకరు పొలంలో కాపాలా కాయాల్సి వస్తుందని వాపోతున్నారు.

రాత్రి జాగరణ..

భైంసా డివిజన్‌లోని గ్రామాల్లో గుట్టకు అనుకుని ఉన్న పంటలను రక్షించడానికి రైతులు నిత్యం రాత్రి వెళ్లి జాగరణ చేస్తున్నారు. వీటి బెడద లేకుండా చూడాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. గతేడాది పంటనష్టం జరిగిన రైతుల వివరాలను నమోదు చేసుకున్నా నేటికి పరిహారం అందలేదని వాపోతున్నారు. గతంలో తానూరు మండల సర్వసభ్య సమావేశంలో సభులు అటవీ ప్రాంతంలో రక్షణ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని రైతులు వాపోతున్నారు.

అడవి జంతుల బెడద

తరచూ కురుస్తున్న భారీ వర్షాలతో ఇప్పటికే అధిక శాతం పంటలు దెబ్బతిన్నాయి. ఉన్న పంటలైన కాపాడుకుందామంటే అడవి జంతుల బెడదతో రైతులు ఇబ్బందులకు గురువుతున్నారు. ఈ విషయాన్ని అటవీ, వ్యవసాయ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పంటలను రక్షించుకోవడం ఎలా అని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు 75 శాతం సబ్సిడీపై సోలర్ ఫెన్సింగ్ పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించాలని వేడుకుంటున్నారు.

రాత్రి నిద్ర లేదు


పంటల రక్షణ కోసం రాత్రి నిద్రపోవడం లేదు. విత్తనాలు వేసుకున్నప్పటి నుంచి పొలంలో ఉంటున్నా. గుంపులుగా మానుబోతులు, అడవి పందులు వచ్చి పంటను నాశనం చేస్తున్నాయి. రాత్రింబవళ్లు చేల వద్దనే కాపాలా ఉంటున్నా. అధికారులు పట్టించుకోవాలి.

– సురేశ్, యువరైతు, ఉమ్రి(కే)

పట్టించుకోలేదు


పొలాల్లో అడవి పందుల, జింకల బెడద ఎక్కువగా ఉంది. వీటి దాడిలో పంటలకు నష్టం కలుగుతుంది. అధికారులు చెప్పినా పట్టించుకోలేదు. నష్టపోయిన పంటలను గుర్తించి పరిహారం అందించాలి.

– రాంపటేల్, హిప్నెల్లి రైతు

పరిహారం అందేలా చూస్తాం

అడవి జంతువుల దాడిలో పంట నష్టం జరిగితే రైతులు ఫారెస్టు అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. పంటలను పరిశీలించి ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తాం. సబ్సిడీపై ఫెన్సింగ్ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

– మహేశ్, అటవీ శాఖ బీట్ అధికారి

డిగ్రీ కళాశాలలో పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు

భైంసాటౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సరస్వతి రూపొందించిన 'వ్యవసాయ వైవిధ్యం- భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కొత్త పోకడలు' అనే పుస్తకాన్ని ప్రిన్సిపాల్ సుధాకర్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరం అగ్రికల్చర్ డైవర్సిఫికేషన్ అండ్ న్యూట్రెండ్ ఇన్ ఇండియన్ ఎకానమీ అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు. అందులో దేశంలోని ఆయా విశ్వవిద్యాలయాలకు చెందిన వ్యవసాయ శాస్త్ర నిపుణుల సలహాలు, సూచనలతో ఈ పుస్తక రూపకల్పన చేసినట్లు తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహితకు కౌన్సెలింగ్


వివాహితతో పోలీస్ అధికారులు

బాసర: ఆత్మహత్య చేసుకునేందుకు ఇద్దరు పిల్లలతో వచ్చిన వివాహితకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం శాస్త్రినగర్ కాలనీకి చెందిన వివాహిత తన ఇద్దరు పిల్లలతో సోమవారం బాసర రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. స్టేషన్ ఆవరణలో ఏడుస్తూ కూర్చోవడం చూసి పలువురు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. అత్తమామలు, భర్త వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చానని ఏడుస్తూ చెప్పింది. కానిస్టేబుల్ మోహన్‌సింగ్ ఆమెకు కౌన్సెలింగ్ చేసి కుటుంబీకులకు అప్పగించారు.

ఓం శాంతి సంస్థకు నిధులు మంజూరు


నిధులు మంజూరు పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్

భైంసాటౌన్: బాసరలోని ఓం శాంతి సంస్థ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే బి.నారాయణరావు పటేల్ తెలిపారు. సోమవారం తన నివాసంలో సంస్థ నిర్వాహకులు బ్రహ్మ కుమారీలకు మంజూరు పత్రాలు అందించారు. నిధులు మంజూరు చేసిన కృషిచేసిన మంత్రి సీతక్క, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శంకర్ చంద్రే రాంచందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

లక్ష్మణచాంద: భారీ వర్షాలకు మండల కేంద్రానికి చెందిన కుంటల రాజవ్వ ఇల్లు కూలింది. కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆమెకు తాజామాజీ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ రూ.2వేల ఆర్థికసాయం అందించారు. ఎంపీవో నసీరుద్దీన్, నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగేష్, రజనీకాంత్, రవి, లింగన్న, మహిపాల్, ముత్యం, శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ విక్రమ్ రాజ్ ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి


భైంసా తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు


లోకేశ్వరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

భైంసాటౌన్/ఖానాపూర్/లోకేశ్వరం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భైంసా తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్, లోకేశ్వరం తహసీల్దార్ మోతీరామ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కామారెడ్డి బహిరంగ సభలో సీ ఎం రేవంత్‌రెడ్డి బీసీల రిజర్వేషన్ 43% కు పెంచుతానని ప్రకటించారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వెంటనే అమలు చేయాలన్నారు. భైంసా పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వర్, నాయకులు రావుల పోశెట్టి, సాహెబ్ రావు, బాలాజి, పట్టణ ప్రధాన కార్యదర్శి భూకిరణ్, సునీల్, స్వామి, రవి, ఉపేందర్, తిరుమలగిరి, నరేశ్, సురేశ్, నాయిని సంతోశ్, రాజశేఖర్, రమేశ్, వినిత్, శ్రావణ్, శ్రీదర్, వెంకట్‌రాములు, భూమన్న, సాయికిరణ్, బీజేపీ ఏబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భోజన్న, సాయినాథ్ పటేల్, రాజశేఖర్, మురళీగౌడ్, రాజేశ్వర్, సంతోష్, నల్ల రమేశ్, వంశీగౌడ్ ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి


పట్టుకున్న వాహనాలతో పోలీసులు

సోన్: సీసీ కెమెరాలతోనే నేరాలు నియంత్రించవచ్చునని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి పేర్కొన్నారు. మండలం సాకేర గ్రామంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సరైన పత్రాలు లేని 56 బైక్‌లు, 3 ఆటోలు, 1 ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ నవీన్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. పొలాలకు వెళ్లే రైతులు రాత్రి సమయంలో తప్పనిసరిగా టార్చ్‌లైట్లు, కర్రలు వెంట తీసుకెళ్లాలన్నారు. రోడ్లపై కేజీవీల్స్ నడపొద్దని సూచించారు. ఎస్సైలు కె.గోపి, సుమలత, సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

తానూరు: తానూరు పశువైద్యాధికారి గోపాల్‌మహాజన్ బదిలీపై బాసరకు వెళ్లడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేశారు. నాయకులు సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ సోమవారం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పూల మొక్క అందజేశారు. పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

కుభీర్: ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో గోవర్దన్, కార్యదర్శులు రవి, విజయ్, సాయబ్రావ్, లక్ష్మణ్‌తోపటు పలువురు బదిలీ అయ్యారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సోమవారం వారిని సన్మానించారు.

'సీడీపీవోపై చర్య తీసుకోవాలి'

పెంబి: ఖానాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో సరితపై చర్య తీసుకోవాలని పెంబి మండలంలోని కొలాంగూడ (రాముగూడ) గ్రామ అంగన్‌వాడీ టీచర్ రాణి కోరారు. గత మూడేళ్లుగా అంగన్‌వాడీటీచర్ల నుంచి ప్రతినెలా డబ్బులు వసూళ్లు చేయడమే కాకుండా ఎందుకని ప్రశ్నించినందుకు బెదిరింపులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు వినతిపత్రం అందించారు. ఇందులో కోలాంగూడ గ్రామస్తులు ఉన్నారు.

భూకబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న తుడుందెబ్బ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: మామడ మండలంలోని తోటి గుండెంకు చెందిన పీవీజీటీ తెగ తోటిలకు చెందిన సాగుభూమిని అక్రమంగా కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు. తుడుందెబ్బ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సర్వేనెంబర్ 4లోని పదెకరాల భూమిని కబ్జా చేసి అక్రమ పట్టా చేసుకున్నారని తెలిపారు. అధికారులు ఆ భూమిని తిరిగి ఇప్పించేలా చర్యలు చేపట్టాలని లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మాజీ జెడ్పీటీసీ సంతోష్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొడుసం గోవర్ధన్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి


నిరసన తెలుపుతున్న ఆశాలు

నిర్మల్‌చైన్‌గేట్: ఆశ వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతోపాటు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేరిన హామీలు నెరవేర్చాలని ఆశ వర్కర్లు కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, గంగామణి, సుజాత మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ 18 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. బీసీజీ సర్వే, వ్యాక్సినేషన్‌కు పనికి తగ్గ పారితోషికం నిర్ణయించాలన్నారు. ప్రతినెలా 2వ తేదీన పారితోషికాలు చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలతోపాటు జీతంలో సగం పెన్షన్ చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కమల, జిల్లా ఉపాధ్యక్షులు విజయ, లావణ్య సహకార్యదర్శి ఇంద్రమాల, జిల్లా నాయకులు విజయ, సరిత, సరోజ పాల్గొన్నారు.

రేషన్ షాపు ఏర్పాటు చేయాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖానాపూర్: మండలంలోని అడవిసారంగాపూర్‌లో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని ఆదివాసీలు కోరారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ శివరాజ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అడవిసారంగాపూర్ పంచాయతీ పరిధిలోని అడవిసారంగాపూర్, రాజులమడుగు, జిల్లెడుకుంట, కొత్తవాడ గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం కోసం తర్లపాడ్ గ్రామానికి రావల్సి వస్తుందన్నారు. దీంతో దూరభారంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నాలుగు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని అడవిసారంగాపూర్‌లో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని కోరారు. దయానంద్, అంకుశ్ రావు, మాడావి లింగు, బీంరావు, లక్ష్మీపతిగౌడ్, బీమరాజు, నిట్ట రవి, తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ఖానాపూర్: పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాలకు చెందిన కార్మికులు ఎమ్మెల్యేను ఉట్నూర్‌లోని నివాసంలో కలిసి విన్నవించారు. కార్మికులకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తానన్న హామీని అమలు చేయాలని కోరారు.

సంక్షిప్తంగా

బాలుడి అప్పగింత

బాసర: బాసర రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలుడిని కానిస్టేబుల్ శ్రీనివాస్ సోమవారం గుర్తించాడు. బాలుడి వివరాలు అడుగగా భైంసా అని చెప్పడంతో తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించాడు. తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించిన కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు.

సైన్స్‌పై అవగాహన

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాల విద్యార్థులకు జియోలాజిస్ట్, ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ సాహెబ్‌రావు సోమవారం సైన్సుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైన్సుపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ముధోల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయినాథ్ మహారాజ్ అన్నారు. మండలంలోని విఠోలి గ్రామంలో ఆనంద దత్తదామ సేవాశ్రమ స్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ సత్తయ్యాగౌడ్, ముధోల్ వీడీసీ అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి సాయినాథ్ తదితరులు ఉన్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలి

నిర్మల్‌చైన్‌గేట్: అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖ అధికారులు స్పందించి క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. విద్యార్థుల నుంచి అక్రమంగా వసూళ్లు చేసిన ఫీజులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే డీఈవో కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఆకాశ్, రాజు, కార్తీక్, అభినవ్, నాయకులు పాల్గొన్నారు.

అరాచకాలను ఎదిరించిన దాశరథి

కుంటాల: అరాచకాలను ఎదిరించిన అక్షర వాచస్పతి దాశరథి కృష్ణమాచార్యులు అని ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో దాశరథి జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు నివాళి

ఖానాపూర్: విద్యార్థి దశలో ఉద్యమాలు చేసిన సీపీఐ(ఎంఎల్), మాస్‌లైన్ పార్టీ ముఖ్యనాయకుడు రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకు కృషిచేయాలని సీపీఐ(ఎంఎల్), మాస్‌లైన్ ఉమ్మడి పట్టణంలోని విశ్రాంతి భవనం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన సభలో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అంకుశ్‌రావు, రాజన్న, ఎల్లయ్య, శంకర్, లచ్చన్న, నానోజి, మదు, లచ్చన్న, మంతు, జ్యోతిరాం, లింగవ్వ, ఉమ, తదితరులు ఉన్నారు.

రెయిన్‌కోట్‌లు అందజేత

ముధోల్: మండల కేంద్రంలోని ఇన్‌చార్జి ఈవో అనూష సోమవారం పంచాయతీ కార్మికులకు రెయిన్‌కోట్‌లు అందజేశారు. పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు ఉన్నారు.

పాత్రికేయులకు నివాళి

నిర్మల్‌టౌన్: ఇటీవల మృతిచెందిన నిర్మల్, తానూరుకు చెందిన పాత్రికేయులు అంకం రాములు, యాతాలం గంగారెడ్డికి నిర్మల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

స్టీరింగ్ కమిటీ ఎన్నిక..

నిర్మల్ ప్రెస్‌క్లబ్ నిర్వహణకు నూతన స్టీరింగ్ కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఉర్దూ మీడియాలకు చెందిన పలువురిని సభ్యులుగా ఎంపిక చేశారు. రాంపెల్లి నరేందర్, శివకుమార్, శ్రీనివాసచారి, సజ్జనపు ప్రకాశ్, వసీం, ముఖీమ్, సల్మాన్, అల్లం అశోక్, బాస లక్ష్మీనారాయణ, అప్పాల శ్రీనివాస్, పూసాల పోశెట్టి, సాయన్న, సాయేందర్, శశికుమార్, లక్ష్మణ్ తదితరులు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.